

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 127 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 07, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగుళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# గాబర పెడుతున్న గ్రానైట్ దందా





● పర్సంటేజ్‌ల రూపంలో వ్యాపారాలు ● క్రషర్స్ దందా కొంపలార్పుతుంది ● అనుమతులు లేని అక్రమ దందా విచ్చలవిడిగా సాగుతుంది ● ప్రభుత్వ కార్యాలయాలు దగ్గరుండి సహకరిస్తున్నాయి ● స్థానికేతరులు గ్రానైట్ దందాలో వీరులైపోతున్నారు ● రాష్ట్రాన్ని అక్రమ దందాకు తాకట్టు పెట్టినట్టుగా కనిపిస్తుంది ● క్రషర్స్ దంధాలో బాంబుల బెడదలు ● వేలకోట్ల వ్యాపారాల్లో వాటాదారుల వంత పాటలు ● తెలంగాణ వ్యాపార సంపదను దోచుకుంటున్నారు ● క్లాస్ వన్ కాంట్రాక్టర్స్ అంతా బయట రాష్ట్రాల వాళ్లే ● డాక్టర్ బరిగెల శివ




**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

తెలంగాణ రాష్ట్రంలో అక్రమ వ్యాపారాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.ఒకవైపు క్రషర్స్ దందా విపరీతమైన శబ్ద కాలుష్యాన్ని ప్రేరేపిస్తూ గ్రామాలను పట్టణాలను కాలుష్యంతో నింపుతూ బాంబుల బెడదతో ప్రజలకు అనేకమైన ఇబ్బందులను కలిగిస్తుండగా మరోవైపు గ్రానైట్స్ వ్యాపారాలు ఎప్పుడు లేనంతగా పెరిగిపోతున్నాయని వాటిని నిర్మూలించాల్సిన అవసరం చాలా ఉందన్నారు.ఇతర రాష్ట్రాలలో వ్యాపారాలకు మరిగిన పైస సంపాదకులు వ్యాపారాల పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా అక్రమ గ్రానైట్ దందాను సాగిస్తున్నారని విచ్చలవిడిగా జరుగుతున్న వ్యాపారాలు తెలియజేస్తున్నాయన్నారు.ఇరిగేషన్ శాఖలు గ్రానైట్ వ్యాపారాల వైపు కనీసం పర్యవేక్షించలేని స్థితిలో ఉన్నారని దానికి కారణం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగించబడుతున్న గ్రానైట్ వ్యాపారాలలో పర్సంటేజ్ లెక్కల రూపంగా వ్యాపారాలు జరుగుతున్నాయని తెలియజేశారు.తెలంగాణలోని ప్రధాన జిల్లాలలో క్రషర్స్, గ్రానైట్ దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని స్థానికేతరులు ఇతర రాష్ట్రాల వాళ్ళు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకొని ఎందుకు ఇలాంటి అక్రమ వ్యాపారాలకు తెగబడుతున్నారో తెలియడం లేదు గానీ వేలకోట్ల రూపాయల సంపాదనకు తెగబడుతూ వ్యాపారాలు జరిగిస్తుండడం ప్రతి వ్యాపారంలో నాయకుల వాటాలు అధికారుల వాటాలు సరి సమానంగా పంచుకుంటూ తెలంగాణ నిధులను వ్యాపారాల రూపంలో దోచుకుంటున్నారని హెచ్చరించారు.చాలా తక్కువ చోట్ల కేవలం తెలంగాణ వాదులకు మాత్రమే కట్టదుట్టమైన అనుమతులు ఉంటున్నాయని అది కూడా సామాన్య వ్యాపారస్తులకు మాత్రమే అనుమతులు ఉంటున్నట్లుగా తెలుస్తుందని మిగతాదంతా పెద్ద వ్యాపారస్తులు గ్రానైట్ వ్యాపారాలను చేస్తున్నారని తెలుపుతూ ఇతర రాష్ట్రాల

- మిగతా 2లో..

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.



## వామ్మో... ఎన్ని చలానాలో...!



2

## అధికారం అంటే గొప్ప బాధ్యత: మల్లు భట్టి

2

## ఏలూరు జిల్లాలో వర్షం, ఈదురుగాలుల బీభత్సం

**ఏలూరు, జై భీమ్ న్యూస్**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించినా, రైతులకు మాత్రం కన్నీళ్లను మిగిల్చింది. చేతికి అందివచ్చిన పంటలు నేలపాలు కావడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



2

## త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఎన్నికలకు ముందు పీపుల్స్ మార్చ్ పేరుతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకు అతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సిటీని నిర్మిస్తామని, అలాగే బాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం వేగంగా కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2027 మార్చి వరకు జిల్లాల సరిహద్దు మార్పులకు అవకాశం లేదని, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ వేసి బోథ్ రెవెన్యూ డివిజన్ వంటి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సీఎం చంద్రబాబు సమక్షంలో జేసీ అస్మిత్ రెడ్డి భావోద్వేగ ప్రసంగం

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ప్రాంత రైతుల పాలిట అపర భగీరథుడు, ఆపద్బాంధవుడు అని తాడిపత్రి టీడీపీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కొనియాడారు. కేవలం మాట ఇచ్చి, ఎలాంటి జీవోలు లేకుండానే తాడిపత్రి నియోజకవర్గానికి సాగునీరు అందించి రైతుల కన్నీళ్లు తుడిచారని ఆయన భావోద్వేగంతో ప్రశంసించారు. అనంతపురం జిల్లా యాడికిలో 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యాచరణ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు, జేసీ అస్మిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో అస్మిత్ రెడ్డి భావోద్వేగంతో ప్రసంగించారు. గతంలో సీఎంతో తనకు ఎదురైన ఓ అనుభవాన్ని ప్రజలతో పంచుకున్నారు. గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో తాను ముఖ్యమంత్రిని కలిసి యాడికి కాలువకు, ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీటి కేటాయింపుల కోసం ఒక జీవో ఇవ్వాలని కోరినట్లు అస్మిత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. "ఆ సమయంలో సీఎం చంద్రబాబు గారు నన్ను దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి 'తమ్ముడూ.. జీవో గీవో ఏమీ లేదు. ప్రతి చెరువుకూ, ప్రతి కాలువకూ నీళ్లు ఇచ్చే బాధ్యత నాది. నువ్వు ధైర్యంగా వెళ్లు' అని చెప్పారు. మొదటిసారి ఎమ్మెల్యే అయిన నాకు, చేతిలో కాగితం లేకపోతే అధికారులను ఎలా అడగాలా అని కొంత దిగులు కలిగింది. కానీ మీరు నమ్ముతారో నమ్మరో, నేను తాడిపత్రికి తిరిగి రాకముందే సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని, రైతులకు నీళ్లు ఇవ్వాలని చెప్పారని అధికారుల నుంచి నాకు ఫోన్లు వచ్చాయి" అని అస్మిత్ రెడ్డి వివరించారు. సీఎం మాట నిలబెట్టుకున్నారని, ఆయన చొరవతో సాధారణంగా డిసెంబర్‌కే ఎండిపోయే చెరువులు, ఈసారి ఏప్రిల్ నెలలో కూడా నీటితో కళకళలాడాయని తెలిపారు. చంద్రబాబుపై ప్రశంసలు కొనసాగిస్తూ, "ఆనాడు భగీరథుడు గంగను భూమిపైకి తెచ్చాడో లేదో తెలియదు కానీ, మీరు మాత్రం ఈనాటి భగీరథుడై మా దాహార్తిని తీర్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఆపద్బాంధవుడై కన్నీళ్లు తుడిచారు. చివరికి, రైతుల గుండెల్లో ఒక బలరాముడై నిలిచిపోయారు" అని అస్మిత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను కూడా ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. తమ పెద్దనాన్న జేసీ దివాకర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన నార్త్ కెనాల్, యాడికి కెనాల్, ఫ్లడ్ ఫ్లో కెనాల్, పెండేకల్లు, చాగల్లు రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు 70 శాతం పూర్తయ్యాయని, మిగిలిన 30 శాతం పనులు పూర్తి చేస్తే లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం వస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా, యాడికి ప్రాంతంలో జూనియర్ కాలేజీ లేకపోవడంతో యువత చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 30 కిలోమీటర్ల దూరంలో తాడిపత్రి, మరోవైపు 30 కిలోమీటర్ల దూరంలో గుత్తి, 60 కిలోమీటర్ల దూరంలో అనంతపురం ఉన్నాయి. దూరం కారణంగా చాలామంది చదువులకు దూరమవుతున్నారు. దయచేసి యాడికిలో ఒక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసి యువతకు భరోసా ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల భవిష్యత్తులో ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉన్నందున, యువతకు వ్యవసాయమే ప్రత్యామ్నాయమని, అందుకు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మా రైతులకు నీళ్లు అందించి, యువతకు భవిష్యత్తును ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# అధికారం అంటే గొప్ప బాధ్యత: మల్లు భట్టి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

# ఏలూరు జిల్లాలో వర్షం, ఈదురుగాలుల బీభత్సం

**ఏలూరు, జై భీమ్ న్యూస్**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించినా, రైతులకు మాత్రం కన్నీళ్లను మిగిల్చింది. చేతికి అందివచ్చిన పంటలు నేలపాలు కావడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి, బలమైన ఈదురు గాలులకు జనజీవనం స్తంభించింది. జంగారెడ్డిగూడెం సమీపంలోని వేగవరం ప్రధాన రహదారిపై ఓ భారీ వృక్షం విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలివాన ధాటికి మామిడి, జీడి తోటల్లో కాయలు పెద్ద ఎత్తున నేలరాలాయి. మరో నెల రోజుల్లో కోత కోసి మార్కెట్‌కు తరలించాల్సిన మామిడి పంట కళ్ల ముందే దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మామిడితో పాటు కోతకు సిద్ధంగా ఉన్న వరి, అరటి, జీడిమామిడి వంటి ఇతర పంటలు కూడా తీవ్రంగా నష్టపోయాయని రైతులు వాపోతున్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి, కష్టపడి పండించిన పంట ఇలా అకాల వర్షానికి నాశనం కావడం తమను ఆర్థికంగా కుంగదీసిందని ఆవేదన చెందుతున్నారు. జిల్లా అధికారులు పంట నష్టంపై అంచనాలు రూపొందించి, ప్రభుత్వానికి నివేదిక పంపిన తర్వాత రైతులకు నష్టపరిహారం అందే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది.

# గాబర పెడుతున్న గ్రానైట్స్ దందా

మొదటి పేజీ తరువాయి

వ్యాపారస్తులు ప్రభుత్వాలతో గాని ప్రభుత్వ అధికారులతో గానీ చేసుకుంటున్న అనుబంధ ఒప్పందాలు కాలపరిమితులు దాటుతున్నప్పటికిని పలుచోట్ల అనుమతులు లేని వ్యాపారాలు సాగుతున్నాయని వాటిని ప్రతిపక్షాలు గాని ప్రజా సంఘాలు గాని ప్రశ్నించకపోవడంతో అక్రమ గ్రానైట్ దందాకు అన్ని విధాలుగా మద్దతు లభిస్తుందని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్న ఇండ్ల నిర్మాణం పట్ల భవన నిర్మాణదారులకు కావలసిన గ్రానైట్స్ను ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తుల దగ్గరనే ఎక్కువగా తీసుకుంటున్నారని దానిని ఎవరు గమనించకపోవడం విచారకరంగా ఉందన్నారు.కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాల్లో గ్రానైట్ దందాను నడిపిస్తుండగా మరికొన్ని చోట్ల ప్రైవేటు స్థలాలలో గ్రానైట్ వ్యాపారాలు నడిపిస్తున్నారన్నారు.ప్రైవేట్ స్థలాలను లీజుకు తీసుకొని గ్రానైట్ వ్యాపారాలను నడిపిస్తుండగా అనుమతుల విషయంలో ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా గ్రానైట్ పరిశ్రమలకు అనుమతులు కేటాయించాల్సిన ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో పరిశ్రమల వ్యాపారాలు సులభతరంగా సాగుతున్నాయన్నారు.రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసిన గ్రానైట్స్ దందవల్ల మొట్టమొదట లాభపడేది ప్రజాప్రతినిధులేనని పరిశ్రమలకు కావలసిన అనుమతులను లభింపజేయడం కోసం శాసనసభ్యులను మొదలుకొని మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రానైట్ పరిశ్రమల అనుమతుల దారులకు ప్రత్యక్షంగానే సహకరిస్తూ ప్రభుత్వ అధికారులను తల దూర్చకుండా చేస్తున్నారని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగించబడుతున్న గ్రానైట్స్ దందాపై రాష్ట్ర ప్రభుత్వం అధికార రూపంలో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అనుమతులతో కొనసాగుతున్న గ్రానైట్స్ ఎక్కడెక్కడ కలవో ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న గ్రానైట్స్ ఏ ప్రాంతంలో నడుస్తున్నాయో వాటిపై ప్రభుత్వం ఎందుకు కొరడా దులిపించడం లేదోతెలంగాణ ప్రజలకు తెలపాలన్నారు.గ్రానైట్స్ వ్యాపారం అంటేనే వేల కోట్లకు సంబంధించిందిగా ఉంటున్నట్లుగా ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నప్పటికీ రాష్ట్రం మొదలుకొని కేంద్రం వరకు అనుమతుల విషయంలో పెద్ద ఎత్తున లాభీయింగ్ జరుగుతుందని అందువల్లనే ప్రభుత్వాలు అక్రమంగా నడుస్తున్న గ్రానైట్స్ వ్యాపారాలపై పెద్దగా పట్టింపు లేకుండా ఉంటున్నట్లుగా తెలుస్తుందన్నారు.అంతేకాకుండా ప్రతి గ్రానైట్ వ్యాపారంలో ప్రతి గ్రానైట్ పరిశ్రమలో పెద్ద ఎత్తున వాటాల పంపకాలు జరుగుతున్నాయని అట్టి సొమ్మంతా ఎవరి జేబుల్లోనికి పోతుందో స్పష్టం చేయాల్సిన బాధ్యత స్థానిక నాయకులతో పాటు ప్రభుత్వాలకు ఉంటుందన్నారు.పరిశ్రమల రికార్డుల ఆధారంగా ఏ వ్యవస్థలకు ఏ నాయకులకు ఏ అధికారులకు ఏ శాఖల వారికి ముడుపులు చెల్లించబడుతున్నాయో ఇప్పటివరకు విచారణ జరిగింది చాలా తక్కువ అన్నారు.ఇంత పెద్ద వ్యాపారాలు చేస్తున్న పరిశ్రమల యజమానులను ఐటి ల విషయంలో గానీ అక్రమ వ్యాపారాల విషయంలో కానీ ప్రభుత్వాలకు చెల్లించాల్సిన పనుల విషయంలో గాని,ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ సూటిగా నిలదీశారు.క్రషర్స్ విషయానికి వస్తే ప్రతి గ్రామం ఇంచుమించు బాంబుల బెడదతో భయం ప్రకంపనాలను సృష్టిస్తుందని ప్రజలు కొన్ని ప్రాంతాల్లో రాత్రుల పూట నిద్రలేకుండా గడుపుతున్నారని నీటి విషయమై వందలసార్లు వేలసార్లు ప్రభుత్వాధికారుల వైపు ధర్నాలతో కూడిన పోరాటాలు జరిగినప్పటికిని అధికారులు అడుగు కూడా ముందుకు వేయలేకుండా చిన్న చర్యలు కూడా తీసుకోలేని పరిస్థితుల్లో ఉంటున్నారు అంటే మొదటగా వాళ్లకు కావాల్సినంత ముడుపులైన అందుండాలి లేదంటే ప్రభుత్వాల ఒత్తిడైన వాళ్లపై బలంగా పనిచేయాలంటూ గుర్తు చేశారు.కేవలం భవన నిర్మాణాల కోసమే కాకుండా గ్రానైట్ జ్ఞాపకం అన్ని తయారీలలో ఎక్కువ ఉపయోగకరంగా అవసరం ఉంటుందని దానిని తయారు చేస్తున్న పరిశ్రమల యజమానులు సామాన్యులకు ఒకరకంగా మధ్యతరగతి కుటుంబాలకు ఒకరకంగా ధనికులకు వ్యాపారస్తులకు ప్రభుత్వ ఉన్నతాధికారులకు అన్నిటికి మించి పరిశ్రమలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ అధికార సిబ్బందికి ఇరిగేషన్ సిబ్బందికి ఒక్కోరకంగా అమ్మకాలు పెడుతున్నారని తెలుపుతూ పరిశ్రమలకు అనుమతుల ముగుస్తున్న సందర్భాల్లో న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ వాటి అనుమతులు పొడిగించుకుంటున్నారని ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ ఉండడం వల్లనే గ్రానైట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లాగా పెరిగిపోతుందని తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న వ్యాపారాల్లో ప్రతి పరిశ్రమ నుండి తయారు చేయబడుతున్న గ్రానైట్స్ లెక్కల ఆధారాలను పరిశ్రమల రికార్డుల ఆధారంగా పరిశీలిస్తూ అనుమతులను సరిపోలుస్తూ ఎక్కడెక్కడైతే అనుమానాలు ఉత్పన్నమవుతున్న పరిశ్రమలు ఉంటాయో వాటిపై తక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వాలు కొరడ వినిపించాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు.సామాన్య ప్రజలను ఆసరాగా చేసుకుని ఎక్కువ డబ్బులతో వ్యాపారాలు చేస్తున్న గ్రానైట్స్ యాజమాన్యాన్ని కఠినమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాజకీయ నాయకులు వ్యాపారస్తులకు తొత్తులుగా మారి గ్రానైట్స్ దందాల్లో స్లీపింగ్ పార్ట్నర్స్ గా వ్యాపారాలు చేస్తూ తెలంగాణ ఆస్తులను దోచుకుంటున్నారని మొత్తం మీదుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రానైట్స్ దందా వేలకోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయల వ్యాపారాలను పెంచి పోషిస్తుంటే క్రషర్స్ దండ మాత్రం కావలసినంత కాలుష్యాన్ని పెంపొందిస్తూ రాష్ట్ర వ్యాపారాలను శాసిస్తుందని ప్రభుత్వానికి గుర్తు చేశారు.ప్రజల ఆరోగ్యాలను కాపాడుకోలేని పరిస్థితిలో చాలా చోట్ల క్రషర్స్ దందవల్ల జరుగుతున్న పరిస్థితులను పరిశీలిస్తుండగా ప్రాంతాలవారిగా ఇబ్బందులు పడుతున్న ప్రజలంతా ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నప్పటికిని వాళ్లకు రావాల్సిన ముడుపులు వాళ్ళ కందాల్సిన వాటాలు సకాలంలో అందుతుండడం వల్ల ప్రజల ఆరోగ్యల పట్ల గాని ప్రజల బాధల పట్ల గాని ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యల పట్ల గాని కనీసమైన శ్రద్ధ చూపకపోవడం పైన వ్యాపారాలను ఎంతలా ప్రభావితం చేస్తుందో తెలంగాణ ప్రజలకు గుర్తు చేశారు.టెండర్ల రూపంలో అనుమతులు పొందుకున్న వ్యాపారస్తుల జాబితాల లిస్టులను వాళ్లకు ఉన్నటువంటి అనుమతులను వారిని నడిపిస్తున్న పరిశ్రమలను వాళ్ళు తయారు చేస్తున్న గ్రానైట్స్ లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా అధికారిక వెబ్సైట్లో పొందుపరిచి అక్రమంగా సాగుతున్న గ్రానైట్ వ్యాపారాన్ని పకడ్బందీగా పట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.వ్యాపారాల పేర్ల మీద తెలంగాణను దోచుకోవడం ఇకనైనా మానాలని ఇప్పటికే ఒకవైపు ఇతర ప్రాంతాల వాళ్ళు మార్వాడీల రూపంలో రాష్ట్రంలో చొరబడి బీభత్సమైన వ్యాపారాలు చేస్తున్నారని దానివల్ల తెలంగాణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నప్పటికిని ప్రభుత్వాలు వారిని పట్టించుకోకపోవడం ప్రజలు వేదన గురవుతున్నారని తెలిపారు. అలాంటి కఠినమైన బాధలను ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని నియోజకవర్గాల్లో అక్రమంగా కొనసాగుతున్న గ్రానైట్ వ్యాపారాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజా నాయకులే కాకుండా ప్రభుత్వాలు కూడా పట్టించుకోకపోవడం ఒకింత బాధగా ఉందన్నారు.ఎక్కడైతే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో అలాంటి ప్రాంతాల్లోనే ఇలాంటి అక్రమ వ్యాపారాలు ఎక్కువగా కొనసాగుతూ ఉండడం రాష్ట్ర ప్రభుత్వం దారుణాలను దగ్గరుండి పసిగట్టాలన్నారు.ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారస్తులకు తెలంగాణలో రక్షణ కల్పిస్తూ వాళ్ల చేతనే అక్రమ దందా వ్యాపారాలను సాగిస్తున్న తెలంగాణ ప్రజాప్రతినిధుల పట్ల ప్రజలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ వాతావరణాన్ని తెలంగాణ ఆర్థిక వనరులను పూర్తిగా దెబ్బ తీసే విధంగా ఈ రెండు వ్యాపారులైన క్రషర్స్,గ్రానైట్ దందాను కనీస పద్ధతిలోనైనా కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వాధికారులతోపాటు ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వానికి గుర్తు చేశారు.ప్రజల ఆరోగ్యాల కన్నా పైన సంపదనే ప్రాముఖ్యం అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ముందుకు రాదని అక్రమ వ్యాపారస్తులపై కనీసం చర్యలు చేపట్టాలేదని అట్టే తెలిసిపోతుందన్నారు.ఇప్పటివరకైతే ఎలాంటి చర్యలు చేపట్టినట్టుగా చరిత్ర ఆధారాలు తెలపడం లేదన్నారు.ఇలాంటి వ్యాపారాలతో వేలకోట్లు పోగుచేసుకుంటున్న ప్రతి ఒక్కరూ ప్రాంతీయతరులతో చేతులు కలిపి ఇలాంటి వ్యాపారాలకు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రతి చోట్ల విచారణ చర్యలు చేపట్టాలని లేదంటే అక్రమ దందాతో అలసిపోతున్న ప్రజలు తిరగబడి ప్రభుత్వాధికారులనే కాకుండా నాయకులను ప్రభుత్వాలను నిలదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.చివరకు గ్రామస్థాయి నాయకులను కూడా వ్యాపారాలకు లోపరుచుకొని అక్రమ దందాలకు కాపలాదారులుగా కూర్చోబెట్టుకొని లబ్ధి పొందే నీచమైన ఆలోచనలకు గ్రానైట్స్ అక్రమ దందా దారులు వేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు.

# అమరావతిపై నీ కుట్రలు ఇక సాగవు జగన్

**పంచుమర్తి అనురాధ**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

వైసీపీ తీరు ఒక రాజకీయ పార్టీలా కాకుండా, ప్రజలను మభ్యపెట్టే 'డ్రామా కంపెనీ'లా తయారైందని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతి రాజధాని విషయంలో ఆ పార్టీ ఆడుతున్న నాటకాలు పరాకాష్ఠకు చేరాయని, 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు వ్యతిరేకంగా జగన్ చేస్తున్న కుట్రలు ఇకపై సాగవని ఆమె హెచ్చరించారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వైసీపీ నేతల ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. అమరావతిలో దోపిడీ జరుగుతోందని జగన్ ఆరోపించడంపై అనురాధ తీవ్రంగా మండిపడ్డారు. "జగన్ గారూ.. అసలు దోపిడీకి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడా మీకు తెలుసా?" అని ఆమె ప్రశ్నించారు. అసలైన దోపిడీ అంటే ఏంటో వివరిస్తానంటూ ఆమె పలు ఉదాహరణలు ఇచ్చారు. "తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో పద్ధతిలో వేల కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారు. అక్రమ ఆస్తుల కేసుల్లో ఇరుక్కుని ఏళ్ల తరబడి బెయిల్ మీద తిరగడాన్ని దోపిడీ అంటారు. వెంకట నరసయ్య అనే చేనేత కార్మికుడిని ముగ్గు గనుల కోసం పొట్టనబెట్టుకోవడాన్ని, 'సాక్షి' మీడియాను అడ్డుపెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేయడాన్ని, భారతి సిమెంట్స్ కోసం నిబంధనలు ఉల్లంఘించడాన్ని దోపిడీ అంటారు" అంటూ నిప్పులు చెరిగారు. "మద్యపాన నిషేధం అని చెప్పి, జే-బ్రాండ్ల మద్యాన్ని అమ్ముతూ డిజిటల్ చెల్లింపులు లేకుండా నెలకు రూ.100 కోట్లకు పైగా బ్లాక్ మనీని జేబులో వేసుకోవడాన్ని ఏమంటారు? ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని చెప్పి, విశాఖలో 41 వేల ఎకరాల భూములను కొట్టేయడాన్ని దోపిడీ అంటారు. పందికొక్కుల్లా ఎర్రచందనాన్ని స్మగ్లింగ్ చేయడం, ఇసుకను బంగారం చేసి పేదల ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం వంటివన్నీ దోపిడీ కాదా?" అని అనురాధ ప్రశ్నించారు. అన్యమతస్తులను టీటీడీ చైర్మన్‌లుగా నియమించి, స్వామివారి సొమ్మును కొల్లగొట్టిన పాపం మిమ్మల్ని వెంటాడుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అమరావతి అభివృద్ధిని ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అంతర్జాతీయ యూనివర్సిటీలు, ఐటీ కంపెనీలు వస్తుంటే అడ్డుకోవడం మీ అవివేకం కాదా? పదేళ్లయినా రాజధాని లేదని దేశమంతా జాలి పడుతుంటే, మీకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు" అని విమర్శించారు. రాజధానిని ఎలా దెబ్బతీయాలా అనే కుట్రతోనే వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారితో ప్రెస్ మీట్లు పెట్టించి విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రిగా జగన్ ఎన్ని అబద్ధాలు ఆడారో, ఎన్ని యూ-టర్న్‌లు తీసుకున్నారో నారా లోకేశ్ వీడియో సాక్ష్యాలతో సహా బయటపెట్టారని అనురాధ గుర్తుచేశారు. "లోకేశ్ గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా? అమరావతిపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలకు, ఇప్పుడు చేస్తున్న కుట్రలకు పొంతన లేదని ఆయన ట్వీట్ చేస్తే బదులివ్వలేకపోయారు" అని ఆమె అన్నారు. 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతుల గొప్పతనాన్ని ఓర్వలేకే ఈ కక్ష సాధింపు చర్యలని దుయ్యబట్టారు. ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా తిరస్కరించినా వైసీపీ తీరు మారలేదని అనురాధ విమర్శించారు. "పార్టీని ఎలా బాగు చేసుకోవాలో ఆలోచించకుండా, ఇంకా అమరావతిపై విషం చిమ్ముతున్నారు. మీ సైకో తత్వాన్ని పక్కనపెట్టి వాస్తవాలు మాట్లాడటం నేర్చుకోండి. అభివృద్ధిని అడ్డుకున్న పాపం మిమ్మల్ని వదిలిపెట్టదు" అని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర రాజధానిపై విషం చిమ్మడం ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ప్రతి కుట్రకు తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదని ఆమె స్పష్టం చేశారు.



# వామ్మో... ఎన్ని చలానాలో...!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**


హైదరాబాద్ నగరంలో ఓ వాహనదారుడు ఏకంగా 95 ట్రాఫిక్ చలాన్లు బకాయిపడి పోలీసులకు చిక్కాడు. ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీసులు జరిపిన తనిఖీల్లో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలదాస్ సురేశ్ అనే వ్యక్తికి చెందిన కారుపై సుమారు రూ.36,600 విలువైన 95 చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించి, వాహనాన్ని సీజ్ చేశారు. ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో విజయవాడ వెళ్లే మార్గంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సురేశ్ కారును ఆపి రికార్డులు పరిశీలించగా భారీ సంఖ్యలో చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. ఓవర్ స్పీడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, నో పార్కింగ్ వంటి పలు ఉల్లంఘనలకు ఈ చలాన్లు నమోదయ్యాయి. గతంలో మూడుసార్లు సురేశ్ పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకున్నాడని అధికారులు తెలిపారు. అంతేకాకుండా, వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించాల్సిన వైట్ నంబర్ ప్లేట్ కారును, ఎల్‌బీనగర్ నుంచి సూర్యాపేటకు ప్రయాణికులను తరలించేందుకు ట్యాక్సీగా నడుపుతున్నట్లు కూడా గుర్తించారు. పెండింగ్ చలాన్లు చెల్లించాలని సూచించగా యజమాని నిరాకరించడంతో, పోలీసులు కేసు నమోదు చేసి కారును స్టేషన్‌కు తరలించారు. సురేశ్‌ను మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

**ముందస్తు అడ్మిషన్ లను అరికట్టాలి**
**సమ్మర్ క్లాసులు నిర్వహించే కాలేజ్ ల పర్మిషన్లు రద్దు చేయాలి**
**ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

**(నల్లగొండ జిల్లా, జై భీమ్ న్యూస్)**

ఈ రోజు జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి అధ్యక్షత అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం మిర్యాలగూడ జ్యోతిరావు పూలే భవనం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల ఫీజుల విషయంలో తీవ్ర అవ్యవస్థ నెలకొన్నది. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ ఆచరణలో మార్పు కనిపించడం లేదు.ఫీజు నియంత్రణ చట్టం డ్రాఫ్ట్‌ను ప్రజల అభిప్రాయాల కోసం విడుదల చేయాలని నిర్ణయించినప్పటికీ, అది ఇప్పటివరకు బయటకు రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అలాగే స్కూళ్ల బేస్ ఫీజును ఖరారు చేయడానికి అవసరమైన డేటా సేకరణలో కూడా జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే ఫీజులను అధికంగా పెంచి, యూనిఫార్మ్, పుస్తకాలు పేరుతో అదనపు భారాన్ని తల్లిదండ్రులపై మోపుతున్నాయి. ఇది సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక భారంగా మారింది. ఫీజు నియంత్రణ చట్టం డ్రాఫ్ట్‌ను తక్షణం ప్రజల ముందుకు తీసుకురావాలి,స్కూళ్ల బేస్ ఫీజును పారదర్శకంగా నిర్ణయించాలి.ప్రైవేట్ పాఠశాలలపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలి.




**అనవసర వసూళ్లను (యూనిఫార్మ్, పుస్తకాలు మొదలైనవి) నిలిపివేయాలి.**

జిల్లా స్థాయిలో ఫీజు నియంత్రణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి.ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, మీరు తక్షణ చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు జూనియర్ కళాశాలలో వేసవి సెలవులు ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వా నియమా నిబంధనలు పాటించకుండా వేసవిసెలవులలో ముందస్తు అడ్మిషన్ లు చేస్తున్నారు అదేవిధంగా వేసవి సెలవులలో ప్రత్యేక తరగతుల నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్నారు కావున ఇంటర్మీడియట్ కమిషనర్ గారు తక్షణమే స్పందించి ముందస్తు అడ్మిషన్ తీసుకున్నటువంటి కళాశాలలను మరియు సమ్మర్ క్లాస్సులు నిర్వహిస్తున్న కళాశాలలపర్మిషన్ రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి వస్కుల భరత్ జిల్లా కమిటీ సభ్యులు ఇమాన్యువల్, సందీప్, కిరణ్,మధు,రాజు,గోపి తదితరులు పాల్గొన్నారు.

## 2024లో పాల్గొన్న సమగ్ర కుటుంబ సర్వే (కులగణన) ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ వెంటనే చెల్లించాలి

**టియస్ టిడబ్ల్యూటియు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి**

**మంగపేట ఏప్రిల్ 06: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు జబ్బ రవి ప్రధానకార్యదర్శి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ( కులగణన )2024 నవంబర్ నెలలో ప్రారంభమైంది. ఈ సర్వేలో 60 ప్రశ్నలతో కూడిన ప్రొఫార్మాను ఉపాధ్యాయులు వారికి కేటాయించిన ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగి సమాచారం సేకరించి పై అధికారులకు అందజేసిన్నారు. ఈ సర్వే నిర్వహించడానికి ఎనిమరేటర్స్ గా కొందరు సూపర్వైజర్లుగా ఉపాధ్యాయులకు విధులు కేటాయించిన్నారు. ఈ విధులలో పాల్గొన్న ఎన్యూమరేటర్స్ కు 10,000, సూపర్వైజర్ కు 15000 చెల్లిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. సర్వే పూర్తయి ప్రభుత్వానికి కావలసిన సమాచారం అందిదాని ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే ప్రక్రియ మొదలైనప్పటికీ నేటి వరకు సర్వే చేసిన ఉపాధ్యాయులకు డబ్బులు రాకపోవడం చాలా బాధాకరమని టి యస్ టి డబ్ల్యూ టి యు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి అన్నారు. అడ్డా కూలీలు కూడా పొద్దంతా పనిచేసి సాయంత్రం డబ్బులు తీసుకుని ఆనందంగా ఇంటికి పోతారు కానీ తెలంగాణ రాష్ట్రంలో పనిచేసిన ఉపాధ్యాయులకు ఆ పరిస్థితి లేకపోవడం బాధాకరమని, ఇంటర్నెట్ సదుపాయం కలిగిన ప్రాంతంలో కూర్చుని పనిచేసిన డాటా ఆపరేటర్స్ కు డబ్బులు ఇచ్చి, పేపర్స్ పట్టుకొని (బడి సమయానికి ముందు బడి సమయం తర్వాత) ప్రతి ఇంటికి తిరిగి సమాచారం సేకరించిన ఉపాధ్యాయులను విస్మరించడం ఈ ప్రభుత్వానికి తగదని, ఎన్నుమరేటర్స్ కు సూపర్వైజర్స్ కు రావలసిన రెన్యుమరేషన్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏప్రిల్ 6, 2026 (సోమవారం)న కాకతీయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో '(ప్రపంచ భూగర్భ శాస్త్రవేత్తల దినోత్సవం)'ను ఘనంగా నిర్వహించారు





**(కేయూ జై భీమ్ న్యూస్)**

ఈ సందర్భంగా ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూగర్భ శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆర్. మల్లికార్జున రెడ్డి హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయ బాధ్యతలను విశ్వవిద్యాలయ గ్రంథాలయ ఇన్‌చార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి సమర్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ శాస్త్రానికి సంబంధించిన ('ఓపెన్ యాక్సెస్ వనరులను') విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి. సతీష్, డాక్టర్ పి. స్వామి శరణ్, డాక్టర్ ఎన్. శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయ సహాయకుడు తేజావత్ జావేర్, గ్రంథాలయ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, భూగర్భ శాస్త్ర మరియు గ్రంథాలయ శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ శాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు, విద్యార్థుల్లో పరిశోధనాభిరుచిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## జై అమరావతి: దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్న రాజధాని రైతులు, మహిళలు!

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

అమరావతి రాజధానికి చట్టబద్ధత లభించిన నేపథ్యంలో, ఆ ప్రాంత రైతులు, మహిళలు విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ కాలినడకన భారీ యాత్ర చేపట్టారు. రాజధానిగా అమరావతికి చట్టపరమైన గుర్తింపు లభించడం, అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో తమ ఇష్టదైవానికి మొక్కులు చెల్లించుకున్నారు. అమరావతి పరిరక్షణ సమితి నాయకులు, స్థానిక నేతలు, పెద్ద సంఖ్యలో మహిళలు, రైతులు ఈ కాలినడక యాత్రలో పాల్గొన్నారు. కనకదుర్గమ్మ వారధి నుంచి ఇంద్రకీలాద్రి వరకు సాగిన ఈ యాత్ర 'జై అమరావతి' నినాదాలతో మార్మోగింది. మహిళలు సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, చీర సారెను అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు పడుతుండటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తాము పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని, రాజధాని ప్రాంతం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. రాజధాని నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సీఎం ఆర్ చెక్కులు పంపిణి



**మంగపేట ఏప్రిల్ 06: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో అనారోగ్య కరుణం ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిది సీఎం రిలీఫ్ పండు క్రింద మొత్తం ఇరువై తొమ్మిది మందికి తొమ్మిది లక్షల ఏడు వేల ఐదు వందల రూపాయల చెక్కులను అందచేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇట్టి కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ మండల గ్రామ నాయకులు పాలుగోన్నారు.

## ఏటూరునాగారం ప్రజలకు కోతుల బెండద నుండి విముక్తి

**సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మిణ్ బాబు**



**ఏటూరునాగారం ఏప్రిల్ 06:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో విపరీతంగా కోతులు ఇండ్లలోనికి వచ్చి ఇండ్లలో ఉన్నటువంటి సామాగ్రిని ద్వాసం చేస్తున్నవి వాటితో ఇబ్బందులకు గురి అవుతున్నాం అని సర్పంచ్ ఎన్నికల్లో చెప్పగా ఈ రోజు సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మిణ్ బాబు మాట్లాడుతు నిపుణులైన బృందమును రప్పించి 89 కోతులను పట్టుకోవడం జరిగింది పట్టుకున్న కోతులను జనవాసాలకు దూరంగా ఉన్నటువంటి దట్టమైన అడవి ప్రాంతంలో వదిలేయడం జరిగింది. ప్రజలు మాట్లాడుతు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారుగత కొంత కాలంగా గ్రామ ప్రజలమైన మేము కోతుల వలన కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల సమస్యకు పరిస్కారం చూపినారు. ఎన్నికల సమయంలో మాట ఇంచిన ప్రకారం ఈ రోజు అక్షరాల అమలు చేసి చూపి ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి అసాధ్యమనుకున్న కోతుల నివారణ సుసాధ్యం చేస్తున్న సర్పంచ్ శ్రీలత లక్ష్మిణ్ బాబుకు గ్రామ ప్రజలు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు.



## భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుకున్నారు



**మంగపేట ఏప్రిల్ 06, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో 2023 బూత్ వఇ మండల అధ్యక్షులు యారంగారి వీరన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిదులుగా భారతీయ జనతా పార్టీ( బీజేపీ )మంగపేట మండల అధ్యక్షు ప్రధానకార్యదర్శిలు రావుల జానకిరావు గుండారపు రోహిత్ హాజరై మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ ( బీజేపీ )47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ వేడుకలను ఘనంగా జరువడం జరిగింది. కేంద్రం దేశ ప్రజలకోసం బడ్జెట్ ఇస్తుంది ఆ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి. ఇట్టి కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు యరంగారి విరన్ కుమార్, మండల అధ్యక్షులు రావుల జానకిరావు, ప్రధానకార్యదర్శి గుండారపు రోహిత్, బూత్ అధ్యక్షులు సంగోజు ఆదినారాయణ, అరకాల రామారావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6-4-2026న కాకతీయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించడం జరిగింది



**(కేయూ జై భీమ్ న్యూస్)**

('ప్రపంచ భూగర్భ శాస్త్రవేత్తల దినోత్సవం')ఘనంగా జరుపుకోబడింది. ఈ కార్యక్రమ సమన్వయ బాధ్యతలను విశ్వవిద్యాలయ గ్రంథాలయ ఇన్‌చార్జ్ సభ్యురాలు డాక్టర్ బి. రాధిక రాణి నిర్వహించారు.దఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భూగర్భ శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆర్. మల్లికార్జున రెడ్డి, పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు---డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి. సతీష్, డాక్టర్ పి. స్వామి శరణ్, డాక్టర్ ఎన్. శ్రీధర్---మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అదే సమయంలో, భూగర్భ శాస్త్రానికి సంబంధించిన ('ఓపెన్ యాక్సెస్ వనరులను' ) విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సహాయకులు శ్రీ టి. జవర్, గ్రంథాలయ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, అలాగే భూగర్భ శాస్త్ర మరియు గ్రంథాలయ శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పి.డి.ఎస్.యు. ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడి ఉద్రిక్తం






**వందలాది మంది విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్ట్**

**వేసవి సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి.**

**ముందస్తు అడ్మిషన్ లు చేపడుతున్న కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాటి గుర్తింపును రద్దు చేయాలి.**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని నాంపల్లి మెట్రో రైల్వే స్టేషన్ నుండి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం వరకు భారీ విద్యార్థి ర్యాలీ తీసి, ధర్నా చేసి, ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులకు పోలీసులకు మధ్య తీవ్రమైన వాగ్వాదం, తోపులాట జరిగింది. విద్యార్థి సంఘ నాయకులను బలవంతంగా వందలాది మందిని అక్రమంగా అరెస్టు చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే ముందస్తు అడ్మిషన్లు చేపడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు పూర్తికాకముందే ప్రభుత్వ నియమ,నిబంధనలను తుంగలో తొక్కి ముందస్తుగా ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు తీసుకుంటూ పేద మధ్యతరగతి వర్గాలను అనేక అబద్దాలతో కూడిన ప్రలోభాలకు గురిచేస్తూ, ఫీజులో రాయితీలు ఇస్తామని చెప్పి , విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాల చేతిలో కీలుబొమ్మగా మారటం వల్ల వారి విద్యా వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆక్షేపించారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా, ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న ప్రైవేట్ ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు ఒక కాలేజీకి మాత్రమే పర్మిషన్ తీసుకొని పదుల సంఖ్యలో అదనపు బ్రాంచీలు నిర్వహిస్తున్న సంబంధిత ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించిన వేసవి సెలవుల్లో పోటీ పరీక్షల పేరుతో కార్పొరేట్, ప్రైవేటు కాలేజీలు తరగతుల నిర్వహణ కొనసాగిస్తున్న అడ్డుకొని చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టి, సమగ్రమైన ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.వచ్చే విద్య సంవత్సరం నుండి ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించే విధంగా నీట్,ఐఐటీ,జేఈఈ,మెయిన్స్ లో రాణించేందుకు ప్రత్యేక కరిక్యూలం,అకాడమిక్ క్యాలెండర్ రూపొందించాలి అని కోరారు. విద్యా వైషమ్యాల చేత పోటీ పరీక్షల్లో కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారు.తప్ప పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందడం లేదు.దీనిపై విద్యాకమిషన్ నివేదికలో ఈ వైషమ్యాలను ఎలా అధిగమిస్తారో చెప్పకపోవటం బాధాకరమని, ఇది కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాసే విధంగా ఉందని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమా లు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు,ఎస్.రాకేష్ ,ఎం.శివ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్క గణేష్,సురేష్,వీరభద్రం, బోయినపల్లి అజయ్, రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్ రాష్ట్ర నాయకులు వి.కావ్య,పి.అనూష,ఎస్కే. అషూర్, అనిల్, రాందాస్,హరీష్,మారుతి,వెంకటేష్,మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల హరిబాబుని పరామర్శించిన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న లక్ష్మణ్ బాబు

**గోవిందరావుపేట,ఏప్రిల్ 06 జైభీమ్ న్యూస్**



గోవిందరావుపేట మండల మాజీ జెడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్, ప్రజల మనిషి నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని ప్రజా సంక్షేమంలో తన వంతు పాత్ర పోషించి, ప్రజానాయకుడుగా వెలుగొందిన తుమ్మల హరిబాబుకు,హార్ట్ ఎటాక్ వచ్చి స్టంట్ లు వేసి హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న, సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,తుమ్మల హరిబాబుని పరామర్శించి, నేనున్నాననే ధైర్యాన్ని కలిపించారు. తుమ్మల హరిబాబు త్వరగా కోలుకొని గతంలో లాగానే ప్రజాక్షేత్రంలో,నిరంతరం ప్రజల అభ్యున్నతి కొరకు కృషి చేయాలని లక్ష్మణ్ బాబు ఆకాంక్షించారు.

## హసన్ పర్తి మండలంలో బడిబాట ప్రారంభం

**విద్యార్థుల నమోదు పెంపుపై దృష్టి**





**హసన్ పర్తి, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో "బడిబాట" కార్యక్రమాన్ని రేపటి నుంచి ప్రారంభించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు సోమవారం హసన్పర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలపై తల్లిదండ్రులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల నమోదు పెంపుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని పాఠశాలలు ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయని, గుణాత్మక విద్య అందించడంలో ఉపాధ్యాయుల కృషిని ఆయన అభినందించారు. రాబోయే ఎస్.ఏ-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి, వెంటనే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి విద్యార్థులకు మార్కులు అందజేయాలని సూచించారు. ఈ నెల 23న తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతి పత్రాలను అందజేయాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి శ్రీమతి సుమాదేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సంపత్, రవికుమార్, రవీందర్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకెపి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పర్యావరణ పరిరక్షణకు మొక్క నాటిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్**

**హన్మకొండ, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రైతులకు మద్దతుగా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటలకు సరైన ధర పొందేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. అనంతరం నాగారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ సంద రాజు లావణ్య సంతోష్, సీతానగరం సర్పంచ్ సునీత రమేష్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపెల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఎంపీడీఓ సుమన దేవి, ఎంపీఓ కరుణాకర్ రెడ్డి, ఎంఆర్ఓ కిరణ్, పెగడపల్లి సొసైటీ సీఈఓ, ఏఓ అనురాధ, బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ అన్వర్ ఖాన్, మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, మాదం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గిరిజన దర్బార్ ఐటిడిఏ ఎటూర్ నాగారంలో ఆదివాసి సమస్యలపై గల మెత్తిన ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు



**మంగపేట ఏప్రిల్ 06:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరునాగారం ఏజెన్సీలో ఏర్పాటుచేసిన ప్రజావాణి గిరివాని గిరిజన దర్బార్ కార్యక్రమంలో మంగపేట మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల ఆదివాసీలు ఎదుర్కొంటున్న పాలు సమస్యలు గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగ్ భూమి లేని కొంత మంది గిరిజనేతరులు దొంగ పట్టాలు పొంది రైతు భరోసా తీసుకుంటున్నారు ఇట్టి దొంగ పట్టాలను రద్దు చేయుట గురించి గంపోనిగూడెం గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా గిరిజనేతరులు ఇసుక మేటల పేరుతో పట్టా క్వారీల పేరుతో గోదావరి నదిలో రోడ్ల నిర్మాణం చేస్తున్నారు ఇటిని నిలుపుదల చేయాలని కోరుతూ ట్రైబల్ ఇసుక సొసైటీలకు డీఎల్సీలు నియమించాలని కోరుతూ ఎలాంటి అనుమతి లేకుండా పెట్టిన ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించాలని వివిధ ఆది వాసి సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మెమోరండం ఇచ్చిన ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాం గంలోని 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు కల్పించిన హక్కులు చట్టాలు వైలేష న్ కాకుండా గిరిజన చట్టాలు ఇంప్లిమెంటేషన్ చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో ఆది వాసులు ఎదుర్కొంటున్న పాలు సమస్యలపై హక్కులకై చట్టాలకు విరుద్ధంగా వ్యతి రేకంగా జరుగుతున్న అక్రమ మైనింగ్ అక్రమ కట్టడాలు అక్రమ భూ బదలాయింపు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏవైనా షెడ్యూల్ ప్రాంతంలో పెసా గ్రామ సభల ద్వారానే తీర్మానాలు ఇవ్వాలి పనులు జరగాలి 1/59, 1/70, పెసా, చట్టం గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరుతూ ఈ కార్యక్రమంలో మన్యసీమ జిల్లా నాయకులు తోలేం సుధాకర్, ఆక తిరుమలరావు, అనేబోయిన సమ్మయ్య,పున్నెం రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతపై చమత్కారంగా స్పందించిన సీపీఐ నారాయణ

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

దేశంలో నెలకొన్న వంట గ్యాస్ కొరత, పెరుగుతున్న ధరలపై సీపీఐ సీనియర్ నేత నారాయణ చమత్కారంగా స్పందించారు. తన ఇంట్లో గ్యాస్ అయిపోవడంతో కనీసం కాఫీ, టీ కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, కేవలం పండ్లు తింటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పరిస్థితి లంకలో బాపనయ్యలా తయారైంది" అంటూ వ్యాఖ్యానించిన నారాయణ, ఇది కేవలం తన సమస్య మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా సామాన్యులందరూ ఎదుర్కొంటున్న సమస్య అని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రధాని మోదీపై ఆయన విమర్శలు గుప్పించారు. ఒకవైపు గ్యాస్ అందుబాటులో ఉందని మోదీ అబద్ధాలు చెబుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలు ఖాళీ సిలిండర్లతో ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల వల్ల తలెత్తిన యుద్ధ వాతావరణం గ్యాస్ సంక్షోభానికి కారణమని విశ్లేషించారు.

## హాస్టల్స్‌లో విద్యార్థుల ఆహార భద్రతపై కఠిన జాగ్రత్తలు అవసరం: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ఫుడ్ సేఫ్టీ విభాగం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. "ఈట్ రైట్ -- స్టే హెల్తీ" అనే అంశంపై ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల ఫుడ్ మేనేజ్‌మెంట్ ఇంచార్జులు, ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ప్రమాదాలకు దారితీసే అవకాశముందని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార భద్రతను అత్యంత ప్రాముఖ్యంగా పరిగణించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో హాస్టల్స్‌కు పంపుతున్నారని, వారికి నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నిల్వలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, "ఫస్ట్ ఇన్ -- ఫస్ట్ ఔట్" (ఎఫ్ఐఎఫ్ఓ) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఫుడ్ హ్యాండ్లర్లు చేతుల పరిశుభ్రత పాటించడంతో పాటు వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను కచ్చితంగా అమలు చేసి, పరిశుభ్రమైన వాతావరణంలో పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ, డెమో వి. అశోక్ రెడ్డి, ట్రైనర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఆర్ఈజీఎస్ జాయింట్ కమిషనర్

**వరంగల్, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్ఆర్ఈజీఎస్ జాయింట్ కమిషనర్ శేషు కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పనుల పురోగతి, అమలు విధానం, పారదర్శకత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి చర్చించారు. పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచడం పై దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ భేటీలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నాగారంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఘన ముగింపు





## సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

నాగారం గ్రామంలో కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. గ్రామాభివృద్ధి, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన వాలెడిక్టరీ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ సభ్యురాలు డా. అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ సేవకులు యూనిఫాం లేకపోయినా దేశానికి సేవ చేసే నిజమైన సైనికులని పేర్కొన్నారు. స్వార్థరహిత సేవే ఎన్ఎస్ఎస్ యొక్క మూల సూత్రమని, యువత సమాజానికి ఆదర్శంగా నిలిచి ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శిబిరం భాగంగా విద్యార్థులు గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో భాగంగా శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్, కేర్ డయాబెటిక్ సెంటర్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్య శిబిరంలో సుమారు 115 మంది గ్రామస్తులు పరీక్షలు చేయించుకుని చికిత్స పొందారు. సేవలందించిన వైద్యులను డా. అనితా రెడ్డి సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే నాగరాజు సందర్శించి, విద్యార్థుల సేవలను అభినందించారు. యువత భగత్ సింగ్ లాంటి త్యాగస్ఫూర్తితో ముందుకు సాగాలని, సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నాగారం జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో జామున్ పండ్ల మొక్కను నాటారు. ఆ మొక్కకు సంతోష్ అని పేరు పెట్టి, దాని సంరక్షణ బాధ్యతను నాగారం సర్పంచ్ లావణ్య సంతోష్ కు అప్పగించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పండ్ల మొక్కలు నాటడం ద్వారా పక్షులు, ఇతర జీవులకు ఆహారం అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని వివరించారు. ఈ 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థులు గ్రామీణ జీవన విధానం, సామాజిక బాధ్యతలపై ప్రాక్టికల్ అవగాహన పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు చూపిన సేవా భావం, క్రమశిక్షణ గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. శిబిరం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న విద్యార్థులను, నిర్వాహకులను అతిథులు అభినందించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

**పర్వతగిరి, ఏనుగల్లు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం.**
**క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర.**
**దళారులను నమ్మొద్దని ఎమ్మెల్యే నాగరాజు సూచన.**



**ఏప్రిల్ 06 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /పర్వతగిరి)**

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలో రైతులకు తమ పంటకు గిట్టుబాటు ధర లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. జిల్లా మార్క్‌ఫెడ్ సహకారంతో పర్వతగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో అలాగే ఏనుగల్లు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం రైతు పక్షపాత విధానాలతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2400 కనీస మద్దతు ధర అందుబాటులో ఉంటుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంట తూకం, చెల్లింపులు తదితర ప్రక్రియల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతు కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు

**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాలతో 50 కేజీల బియ్యం పంపిణీ**
**ప్రజాసేవే లక్ష్యమని స్పష్టం**



**ఏప్రిల్ 06 జైభీమ్ ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 3వ డివిజన్‌లో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కొండేటి లచ్చమ్మ కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించారు. మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశానుసారం 3వ వార్డు కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు బాధిత కుటుంబాన్ని సందర్శించి, వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన డివిజన్ ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు డివిజన్ అధ్యక్షుడు కొండేటి సుధాకర్‌తో పాటు డివిజన్ నాయకులు ఐత ఎల్లయ్య, గబ్బేట బాబు, బాల్లే రమేష్, కొండేటి రాజు, ఎండీ మైబెల్లి, ఎండీ యాకుబ్ అలీ, కొండేటి భాస్కర్, కొండేటి శ్రీనివాస్, జలగం నర్సయ్య, జలగం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జనురవి


**జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు**



**ములుగు ఏప్రిల్ 06: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు నేడు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పులబొకే అందించి చల్వాతో సత్కరించారు. ఈ నెల 14న జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ తెలంగాణ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి కొమురయ్యను, చల్వతో సత్కరించి పూలబోకే అందించారు కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జన్ను రవి. వైస్ చైర్మన్. రెంటాల బిక్షపతి. బుర్రి సతీష్. గుగ్గిళ్ల సృజన్, ఓరుగంటి అనిల్. కమిటీ సభ్యులు,లాదేళ్ల అశోకు.మరాఠి రవీందర్.మాదారపు రాజు.ఆలూవాలా రాజకుమార్. కాడపాక శ్యామ్. కనకం దేవదాస్. మాట్లా సంపత్. తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రపంచ భూగర్భ శాస్త్రవేత్తల దినోత్సవం ఘనంగా నిర్వహణ





**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో 'ప్రపంచ భూగర్భ శాస్త్రవేత్తల దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూగర్భ శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆర్. మల్లికార్జున రెడ్డి హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయ బాధ్యతలను విశ్వవిద్యాలయ గ్రంథాలయ ఇన్‌చార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి సమర్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ శాస్త్రానికి సంబంధించిన 'ఓపెన్ యాక్సెస్ వనరులు'ను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి. సతీష్, డాక్టర్ పి. స్వామి శరణ్, డాక్టర్ ఎన్. శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయ సహాయకుడు తేజావత్ జావేర్, గ్రంథాలయ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, భూగర్భ శాస్త్ర మరియు గ్రంథాలయ శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ శాస్త్రంపై అవగాహన పెంపొందించడం తో పాటు, విద్యార్థుల్లో పరిశోధనాభిరుచిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కల్లె పల్లి ప్రశాంత్ కు పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**




కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ విభాగ పరిశోధక విద్యార్థి లో కల్లేపల్లి ప్రశాంత్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ కల్లేపల్లి ప్రశాంత్ "ఇంపాక్ట్ ఆఫ్ రిజర్వేషన్స్ ఆన్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ -- ఎ స్టడీ అనే అంశం పై విభాగ ఆచార్యులు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పర్యవేక్షణలో పూర్తీ చేసారు, హుస్నాబాద్ మండలం, పొట్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కల్లేపల్లి ప్రశాంత్ ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# రెవెన్యూ రికవరీ చట్టం అమలుపై వీడియో కాన్ఫరెన్స్

## బకాయిల వసూళ్ల వేగవంతానికి కలెక్టర్ ఆదేశాలు






**వరంగల్, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో ప్రభుత్వ బకాయిల వసూళ్లను వేగవంతం చేయడం లక్ష్యంగా రెవెన్యూ రికవరీ చట్టం అమలుపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లు హాజరై ఆర్డీవోలు, తహసీల్దార్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, ప్రభుత్వానికి సంబంధించిన బకాయిల వసూళ్ల ప్రక్రియను సమర్థవంతంగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ రికవరీ చట్టం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి కేసును ప్రత్యేకంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించిన కలెక్టర్, అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చట్టపరమైన విధానాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని, అనవసర ఆలస్యం లేకుండా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఇకపై ప్రతి మండలంలో బకాయిల వసూళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని, అవసరమైన చోట ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**నిరంతరం అక్రెడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది**

**సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**

హైదరాబాద్, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)



జర్నలిస్టుల అక్రెడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక తెలిపారు. ఈ ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో జర్నలిస్టులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు అందిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరగనున్న రాష్ట్ర స్థాయి అక్రెడిటేషన్ కమిటీ సమావేశంలో పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసి జారీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఏప్రిల్ నెలలోనే అక్రెడిటేషన్ జారీ ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, జిల్లా స్థాయిలో కూడా ఈ నెలలోనే కమిటీ సమావేశాలు నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. కావున జిల్లా స్థాయిలో అర్హత కలిగిన జర్నలిస్టులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# మైలారం గ్రామంలో తాళం వేసిన ఇళ్లపై దొంగల దాడి

**బంగారం, నగదు అపహరణ.**

**ఘటనాస్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించిన పోలీసులు.**





ఏప్రిల్ 06 జైభీమ్ ప్రతినిది:(వరంగల్ /రాయపర్తి)

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం, ఆర్అండ్ ఆర్ (శివరామపురం) గ్రామంలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన ఎలసోజు యాదవ చారి ఇంట్లో చొరబడి సుమారు ఒక తులం బంగారం, రూ.25,000 నగదును అపహరించారు.అదేవిధంగా మారపెల్లి రామిరెడ్డి ఇంట్లో కూడా దొంగతనం జరగగా, ఒక తులం బంగారం, రెండు వెండి ఉంగరాలు, రూ.25,000 నగదు దొంగిలించినట్లు బాధితులు తెలిపారు.సమాచారం అందుకున్న ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో వరుస చోరీలు చోటుచేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

# ‘మావిగన్’పై ప్రజల్లో జరుగుతున్న చర్చను చూసి ప్రభుత్వానికి భయం పట్టుకుంది: కాకాణి

విజయవాడ, జై భీమ్ న్యూస్





వైసీపీ నాయకుల వ్యక్తిగత జీవితాలు, మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ఏబీఎన్ రాధాకృష్ణపై ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత జగన్ ప్రతిపాదించిన ‘మావిగన్’పై ప్రజల్లో జరుగుతున్న చర్చను చూసి కూటమి ప్రభుత్వానికి భయం పట్టుకుందని కాకాణి విమర్శించారు. ఆ చర్చను పక్కదారి పట్టించేందుకే వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. ఏబీఎన్ రాధాకృష్ణ తన ‘కొత్త పలుకు’ ద్వారా వైసీపీ నేతల కుటుంబ సభ్యులపై, ముఖ్యంగా మహిళలపై విషం చిమ్ముతున్నారని కాకాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిజం ముసుగులో రాధాకృష్ణ దళారీ పనులు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం మహిళల వ్యక్తిగత జీవితాలను కించపరచడం అత్యంత నీచమైన చర్య అని, దీనిని రాష్ట్రంలోని మహిళా లోకం ఛీత్కరించుకుంటోందని పేర్కొన్నారు. జగన్‌ను ఎంత ఎక్కువగా దూషిస్తే కూటమి ఎమ్మెల్యేలకు అంత మెరుగైన ర్యాంకింగ్స్ ఇస్తామని చంద్రబాబు టార్గెట్లు పెట్టారని కాకాణి ఎద్దేవా చేశారు. జగన్‌ను తిట్టడమే వారి లక్ష్యంగా మారిందని అన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో వైసీపీపై నెగెటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారని, ఇదంతా ప్రజల దృష్టిని మళ్లించేందుకేనని ఆయన ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి క్షుద్ర విద్యలు ప్రదర్శిస్తున్నారని, త్వరలోనే మళ్లీ వైఎసీపీ అధికారంలోకి రావడం, జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కాకాణి ధీమా వ్యక్తం చేశారు.

# ఇంజనీరింగ్ విభాగంలో మాకుల వాణికి డాక్టరేట్

**డాక్టరేట్ ప్రధానోత్సవం చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం. కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, వరంగల్, సీఎస్ఈ ఫ్యాకల్టీ సభ్యురాలు మాకుల వాణికి పీహెచ్‌డీ పట్టా ప్రదానం**








ఉస్మానియా జై భీమ్ న్యూస్:-

వరంగల్‌లోని కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కేయూసీఈటీ)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్(సి)గా పనిచేస్తున్న మకుల వాణికి, తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసింది.మాకుల వాణి "వాతావరణ మార్పులను మానవ ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని అంచనా వేయడానికి మెషిన్ లెర్నింగ్ ఉపయోగించి బిగ్ డేటా అనలిటిక్స్" అనే (శీర్షికతో)అంశంపై తన పీహెచ్‌డీ సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఎంవీఎస్ఆర్, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ అఖిల్ ఖరే పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. వాతావరణ మార్పులను మానవ ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని అంచనా వేయడంపై ఆమె డాక్టరల్ పరిశోధన దృష్టి సారించింది. కొత్త ఏఐ ఫ్రేమ్‌వర్క్ పర్యావరణ ఆరోగ్య ప్రమాదాలను అంచనా వేస్తుంది, స్పష్టమైన ఆరోగ్య ప్రమాద అంచనా కోసం అధ్యయనం ఈహెచ్ఐ-స్కోర్‌ను పరిచయం చేస్తుంది సమీకృత నమూనా వాయు కాలుష్యం, వాతావరణం ప్రజారోగ్యాన్ని అనుసంధానిస్తుంది. ఈ కొత్త సాధనం వాతావరణ-స్మార్ట్ ఆరోగ్య విధానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది ఈ పరిశోధన పట్టణ ఆరోగ్య ప్రమాద అంచనా కోసం విస్తరించదగిన పరిష్కారాన్ని అందిస్తుంది. తన పరిశోధన క్రమంలో, మకుల వాణి ప్రతిష్టాత్మక జాతీ అంతర్జాతీయ జర్నల్స్ సమావేశాలలో పరిశోధనా పత్రాలను ప్రచురించారు. తద్వారా సమీకృత పర్యావరణ నిఘా వ్యవస్థల రంగానికి గణనీయంగా దోహదపడటమే కాకుండా, సాక్ష్యాధారిత, ముందుచూపుతో కూడిన ఆరోగ్య పరిపాలన కోసం కొత్త మార్గాలను తెరిచారు.తను ఈ స్థాయికి రావడానికి ఎంతో కృషిచేసి కష్టపడి చదివించిన తన తల్లిదండ్రులు మాకుల బిక్షపతి విజయ రుణం తీర్చుకోలేనిదని డాక్టర్ వాణి తెలిపారు.తన భర్త అన్వేష్ పీహెచ్డీ పరిశోధన విషయంలో గానీ తన జీవిత విధానంలో సాధించిన ప్రతి అభివృద్ధిలో ఎంతగానో సహాయపడ్డారని తను ఈ స్థాయిలో ఉన్నాను అంటే తన భర్త కారణమని తన భర్తపై తన ప్రేమాభిమానాలను వ్యక్తపరిచారు. తనకు లభించిన డాక్టరేట్ పట్టా బోధన విషయంలో ఎన్నో అత్యున్నత మెలకువలను నేర్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.డాక్టరేట్ సాధించిన మాకుల వాణిని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్య సిబ్బందితోపాటు కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆచార్య అధ్యాపక సిబ్బంది తోటి అసిస్టెంట్ అధ్యాపకులు,బోధనేతర ఉద్యోగులు అభినందించారు.

# సమాచార హక్కు చట్టాన్ని అవహేళన చేస్తున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: డా. రాధాకృష్ణ

వరంగల్, 06 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)


THE NATIONAL CONSUMER RIGHTS COMMISSION
थे राष्ट्रीय उपभोक्ता अधिकार आयोग
Central Govt. of NCR INDIA Regd No. 632/22
Dist. Educational Office Warangal
21 FEB 2026
Inward Reg.No.
సమాచారం కోసం దరఖాస్తు
తేది : 21-02-2026
గౌరవనీయులైన ప్రజా సమాచార అధికారి గారికి,
జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయము,
వరంగల్ జిల్లా.
ఆర్యా!
విషయము : సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారము పొందుట గురించి దరఖాస్తు.
ధన్యవాదములతో...
భవదీయ
డా. యం. రాధాకృష్ణ గౌడ్
దరఖాస్తుదారు చిరునామా
డా. యం. రాధాకృష్ణ గౌడ్
వైస్ చైర్మన్,
ఇంటి నెం. 5-11-606,
హనుమకొండ-506009.
SVR Residency, Ambedkar Nagar,
Seethammadhara, Viskhaptnam - 530 013.
chairmantncrc22@gmail.com
indiaconsumers.org

ప్రజలకు పారదర్శక పరిపాలన అందించేందుకు భారత పార్లమెంట్ రూపొందించిన సమాచార హక్కు చట్టం--2005ను కొంతమంది అధికారులు నిర్లక్ష్యం చేస్తూ, అవహేళన చేస్తున్నారని నేషనల్ కన్స్యూమర్ కమిషన్ ఆర్గనైజేషన్ నేషనల్ అబ్జర్వర్ డాక్టర్ రాధాకృష్ణ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై వెంటనే సుమోటోగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రజా సమాచార అధికారులు (పిఐఓలు) చట్టంపై సరైన అవగాహన లేకపోవడం లేదా కావాలనే నిర్లక్ష్యం ప్రదర్శించడం పెరిగిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు అడిగే వివరాలు తమ అవినీతి, లోపాలు బయటపడతాయనే భయంతో దరఖాస్తుదారులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమాచారం కోరిన వారికి సమయానికి జవాబులు ఇవ్వకుండా నెలల తరబడి తిప్పడం, అసంపూర్ణ లేదా సంబంధం లేని సమాచారం అందించడం, అనవసరమైన అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. ఇది చట్టస్ఫూర్తికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల నర్సంపేట డివిజన్‌లో చోటుచేసుకున్న ఒక సంఘటనను ఆయన ఉదాహరణగా ప్రస్తావించారు. ఆ మండలంలోని ఎంఆర్సీ కార్యాలయానికి వచ్చిన నిధుల జమా-ఖర్చులు, టూర్ డైరీ తదితర వివరాలను కోరిన ఒక దరఖాస్తుదారునికి సంబంధిత మండల విద్యాశాఖ అధికారి సమయం, తేదీ నిర్ణయించి ఒక జిరాక్స్ యంత్రం కూడా వెంట తీసుకురావాలి అని చెప్పడం తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఇది సమాచార హక్కు చట్టాన్ని స్పష్టంగా అవహేళన చేసిన ఘటనగా పేర్కొన్నారు. ఇలాంటి బాధ్యతారహిత ప్రవర్తన చూపుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ స్వయంగా (సుమోటోగా) స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డా. రాధాకృష్ణ డిమాండ్ చేశారు. అదేవిధంగా, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గత ఫిబ్రవరిలో సమర్పించిన సమాచార హక్కు దరఖాస్తు ఇప్పటివరకు పెండింగ్‌లోనే ఉండటం పట్ల కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత ప్రజా సమాచారాధికారిపై తక్షణం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ పరిణామాలు చూస్తే విద్యాశాఖలో సమాచార హక్కు చట్టం అమలు పూర్తిగా నిర్లక్ష్యంగా మారిందని, “యథా అధికారి తథా సిబ్బంది” అన్నట్లు పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమాచారం అందకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని, సమాచార హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం ద్వారా మాత్రమే పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన సాధ్యమని డా. రాధాకృష్ణ పేర్కొన్నారు.

# పోలీసుల సమక్షంలో దళిత మహిళపై దాడి

**రాజకీయ నేతపై కేసు నమోదు**

కడప / జై భీమ్ న్యూస్ :



కడప జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో సంచలనం రేపే ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రజల సమక్షంలో, పోలీసుల ఎదుటే ఒక దళిత మహిళా ఉద్యోగిపై దాడి జరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్నది జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు తాతంశెట్టి నాగేంద్ర. స్థానిక సమాచారం ప్రకారం, ఆయన టిడిపి నాయకుడు రూపానంద రెడ్డి ఆదేశాల మేరకు వ్యవహరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితురాలు హర్షవీణ, ఒక షెడ్యూల్డ్ కాస్ట్ మాల వర్గానికి చెందిన మహిళా ఉద్యోగి. సాక్షుల కథనాల ప్రకారం, రైల్వే కోడూరు బజార్ ప్రాంతంలో హర్షవీణ కనిపించగానే తాతంశెట్టి నాగేంద్ర ఆమెపై అసభ్య పదజాలంతో దూషణలకు దిగారు. అనంతరం అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది చేతిలోని లాఠీని లాక్కొని, ప్రజల ఎదుటే ఆమెపై దాడి చేసినట్లు వీడియోలు సూచిస్తున్నాయి. ఈ దృశ్యాలు తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి.

### బాధితురాలి నేపథ్యం

హర్షవీణ గత కొన్ని రోజులుగా స్థానిక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తనను మోసం చేశారని ఆరోపిస్తూ న్యాయం కోసం పోరాటం చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ దాడి జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో ప్రాంతీయ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఒక మహిళ, అంతేకాక దళిత వర్గానికి చెందిన ఉద్యోగిపై ఈ విధంగా బహిరంగంగా దాడి జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతూ, రాష్ట్ర హోం మినిస్టర్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీడియో ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం సహా ఇతర సంబంధిత సెక్షన్ల కింద చర్యలు తీసుకునే అవకాశముంది. రైల్వే కోడూరులో జరిగిన ఈ ఘటన కేవలం ఒక వ్యక్తిగత దాడి మాత్రమే కాదు, సమాజంలో ఉన్న వర్గ వివక్ష, రాజకీయ ప్రభావం, మరియు చట్టవ్యవస్థపై నమ్మకంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. న్యాయం జరిగే వరకు ఈ అంశం చర్చలోనే ఉండే అవకాశం ఉంది.

# సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?: రాహుల్ గాంధీ

హైదరాబాద్, జై భీమ్ న్యూస్




కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విజయన్ ఏమీ దైవాంశ సంభూతుడు కాదని, ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని అన్నారు. త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన రాహుల్.. కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయని, కానీ సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదని రాహుల్ నిలదీశారు. ఈ పరిణామం బీజేపీ, లెఫ్ట్ నేతల మధ్య ఉన్న రాజకీయ ఒప్పందాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు. కేరళ పర్యటనల్లో ప్రధాని మోదీ మతపరమైన అంశాలు మాట్లాడతారని, కానీ శబరిమల స్మగ్లింగ్ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. వామపక్షాలకు సహాయం చేసేందుకే మోదీ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం విజయన్ ఫొటోలతో ఉన్న పోస్టర్లను ప్రస్తావిస్తూ, పాలన అంతా ఒక్కరే చేస్తున్నారనే అభిప్రాయాన్ని కల్పించడం రాజకీయ అహంకారమని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ తరహా ఏకవ్యక్తి నాయకత్వం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మల పాలనలో కనిపిస్తుందని అన్నారు. కేరళలో పాలన సాగించేందుకు విజయన్ ఒక్కరే సమర్థుడని ప్రచారం చేసుకోవడం ప్రజలను అవమానించడమేనని రాహుల్ అన్నారు. వినయం, ప్రజల సానుభూతి ఉన్న ఎందరో నాయకులు రాష్ట్రంలో ఉన్నారని, ప్రజాస్వామ్య నాయకత్వానికి అణకువ అవసరమని హితవు పలికారు. కేరళలో అసలైన పోరాటం యూడీఎఫ్‌కు, బీజేపీ-ఎల్‌డీఎఫ్ కూటమికి మధ్యేనని ఆయన స్పష్టం చేశారు.

## గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్ధవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?


ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హెూల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి. జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిఫుడ్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు. చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్దకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.



మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

## పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

## పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్ల తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



## జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.






# 'రాకాస'కు అదిరిపోయే వసూళ్లు..

### రెండు రోజుల్లో రూ.10 కోట్లు దాటిన గ్రాస్

యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ చిత్రం 'రాకాస' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. విడుదలైన తొలి రెండు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 10.30 కోట్ల గ్రాస్ సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 3న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్ లభించింది. దీంతో మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 5.6 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ పోస్టర్ ద్వారా వెల్లడించింది. వీకెండ్ కూడా కలిసి రావడంతో రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించింది. సినిమాకు వస్తున్న స్పందన పట్ల చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ 'బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్' నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. "ప్రీమియర్ల నుంచే మా సినిమాకి మంచి రెస్పాన్స్ దక్కింది. ఎంటర్టైన్మెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో తీసిన మా 'రాకాస'ని చూసి ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు" అని తెలిపారు. మెగా డాటర్ నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాతో మానస శర్మ దర్శకురాలిగా పరిచయమయ్యారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, గెటప్ శ్రీను, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషించారు.

# అనిల్ రావిపూడికి దిల్ రాజు బంపర్ ఆఫర్!



తన తదుపరి మల్టీస్టారర్ సినిమా హీరోయిన్ ఎంపికపై వస్తున్న ఊహాగానాలకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరదించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ హీరోలుగా తాను తెరకెక్కిస్తున్న చిత్రంలో కృతిశెట్టిని ఓ కథానాయికగా తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న కథనాలకు స్పష్టత లభించినట్లయింది. ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, అనిల్ రావిపూడిలో మంచి నటుడు ఉన్నాడని, అవకాశం వస్తే తానే హీరోగా పరిచయం చేస్తానని అన్నారు. దిల్ రాజు ఆఫర్‌పై అనిల్ రావిపూడి స్పందిస్తూ.. "దిల్ రాజు గారి ఆఫర్ బాగుంది. కానీ, ఇప్పట్లో నటించే ఆలోచన లేదు. ఆయన నిర్మాతగా ప్రదీప్ హీరోగా సినిమా తీస్తే నేను డైరెక్ట్ చేస్తాను" అని చమత్కరించారు. ఇదే వేదికపై తన కొత్త సినిమా హీరోయిన్‌పై స్పష్టత ఇచ్చారు. "మా సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చాలా రూమర్లు వచ్చాయి. వాటన్నింటికీ ఇప్పుడు చెక్ పెడుతున్నా" అని తెలిపారు. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' హీరో ప్రదీప్ రంగనాథన్‌ను అనిల్ రావిపూడి ప్రశంసించారు. ప్రదీప్ హీరోలా కాకుండా మనలో ఒకడిలా ఉంటాడని, అందుకే ప్రేక్షకులు ఆయనను అంతగా ఆదరిస్తున్నారని కొనియాడారు. కాగా, 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రం ఏప్రిల్ 10న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'బైకర్' గురించి మంచి వార్తలు వినిపిస్తున్నాయి: రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'బైకర్' చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా మంచి విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చిత్ర బృందానికి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా గురించి అద్భుతమైన విషయాలు వింటున్నానని ఆయన పేర్కొన్నారు. "'బైకర్' సినిమా గురించి చాలా అద్భుతమైన విషయాలు వింటున్నాను. ఈ చిత్రం ఇంతటి విజయం సాధించడం చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక విభిన్నమైన కథను ఎంతో నమ్మకంతో స్వీకరించి, ఎక్కడా రాజీ పడకుండా భారీ స్థాయిలో నిర్మించినందుకు యూవీ క్రియేషన్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఇది నిజంగా ప్రశంసించదగ్గ విషయం. నా ప్రియ మిత్రుడు శర్వానంద్ నటనకు ప్రేక్షకుల నుంచి ఇంతటి ప్రేమ లభిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. అలాగే, రాజశేఖర్ గారి పాత్రకు కూడా అద్భుతమైన స్పందన వస్తోందని వినడం సంతోషాన్నిచ్చింది. ఇలాంటి ఒక ప్రత్యేకమైన ప్రయత్నం చేసిన దర్శకుడు అభిలాష్ కంకరను ప్రత్యేకంగా మెచ్చుకోవాలి. ఈ గొప్ప విజయం సందర్భంగా నిర్మాతలు వంశీ, ప్రమోద్, విక్రమ్‌లతో పాటు మొత్తం చిత్ర బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. వీలైనంత త్వరగా ఈ సినిమాను చూడాలని ఎదురు చూస్తున్నాను" అంటూ రామ్ చరణ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.





# విజయ్‌తో ఎఫైర్ రూమర్లపై ఆసక్తికర పోస్టులతో స్పందించిన త్రిష

స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్, నటుడు విజయ్‌తో ప్రేమలో ఉన్నారంటూ సాగుతున్న ప్రచారంపై పరోక్షంగా స్పందించారు. ఈ ఊహాగానాలపై ఆమె నేరుగా వ్యాఖ్యానించకపోయినా, తన సోషల్ మీడియాలో పెట్టిన కొన్ని అర్థవంతమైన పోస్టులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, నెటిజన్లు ఈ పోస్టుల వెనుక ఆంతర్యాన్ని విశ్లేషిస్తున్నారు. తన సోషల్ మీడియా ఖాతాలో త్రిష షేర్ చేసిన కోట్స్ ఆకర్షిస్తున్నాయి. 'మన శాంతికి భంగం కలిగించే దేన్నైనా వదిలేయాలి', 'మీ విలువ మీకు తెలిసినప్పుడు, ఇతరుల మాటలు మిమ్మల్ని బాధించలేవు' అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ పోస్టులు.. తనపై వస్తున్న పుకార్లకు సమాధానంగానే పెట్టారని పలువురు భావిస్తున్నారు. కొన్నిసార్లు మౌనమే ఉత్తమ సమాధానం అనే భావనను కూడా ఆమె పంచుకున్నారు. గతంలో విజయ్, త్రిష జంటగా నటించిన 'లియో' సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రచారం మొదలైంది. ఇటీవల వీరిద్దరూ విదేశాల్లో కలిశారంటూ కొన్ని ఫోటోలు వైరల్ కావడంతో ఈ పుకార్లు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసినవని కొందరు కొట్టిపారేస్తున్నారు. ఈ రూమర్ల నడుమ త్రిష తన కెరీర్‌పైనే పూర్తి దృష్టి సారించారు. ప్రస్తుతం ఆమె పలు భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అనవసరమైన ప్రచారాన్ని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతున్నారని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM